

కొనసాగుతున్న పోలీస్ ఈవెంట్స్

మహబూబ్ నగర్ : పోలీస్ శాఖలోని కానిస్టేబుల్,ఎస్ఐ. ఉద్యోగాల భర్తీ క్రమంలో మంగళ వారం స్థానిక స్టేడియం గ్రౌండ్స్ లో దేహ దారుఢ్య పరీక్షలు జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు.పురుష ,మహిళా అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షలలో నేటి రోజున 1383 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 1280 మంది హాజరయ్యారు. వీరిలో 924 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించారు. గత నెల తేది 8 నుండి ఇప్పటి వరకు మొత్తం 22 రోజులలో 23745 అభ్యర్థులకుగాను 21598 మంది హాజరు కాగా 15143 మంది అభ్యర్థులు తరువాతి పరీక్ష కు అర్హత సాధించారు, దేహ దారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్లు జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.చేతన, ప్రత్యేకంగా పర్యవేక్షించారు. నోడల్ ఆఫీసర్‌గా అదనపు ఎస్పీ ఎ.రాములు, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు డీపీఓ . సిబ్బంది, ఇతర అధికారులు అయా ఈవెంట్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.



నిరుపయోగంగా రైతు వేదికలు

- రైతులు లేరు... అధికారులు రారు
- అలంకార ప్రాయం రైతు వేదికలు
- కోట్లు వెచ్చించి... నిరుపయోగంగా ఉన్నవైనం
- రేండేళ్లయినా... ఉపయోగానికి రాని రైతు వేదికలు
- వినియోగంలోకి రాని శ్మశాన వాటికలు, డంపింగ్‌యార్డులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రైతు వేదికలు కొన్ని చోట్ల ఆకర్శనీయంగా ఉన్నాయి. మరికొన్ని చోట్ల ఊరికి దూరంగా ఉన భవనాలకు మౌళిక వసతులను కల్పించడం లేదు.ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉయ్యాలవాడ దగ్గర 18 లక్షలు ఖర్చు చేసి రైతు వేదికను నిర్మాణం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఐదు వేల ఎకరాల పరిధిలో ఒక రైతు వేదికను నిర్మించారు.మొత్తం ఉమ్మడి జిల్లాలో 320 రైతు





వేదికలను నిర్మాణం చేశారు. రెండేళ్ల కావస్తున్నా... ఇక్కడ రైతుల చేత ఏనాడు మీటింగ్ ఏర్పాటు చేయలేదు.ఉమ్మడి జిల్లాలో ఎక్కడా వినియోగంలేకి తీసుకరాలేదు. గ్రామ పంచాయితీల దగ్గర ఎఈఓలు సమావేశం అయి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులను నిర్మాణం చేశారు. ఇప్పటి వరకు శ్మశాన వాటికలు ఎక్కడా వినియోగంలోకి తేలేదు. కొన్ని శ్మశాన వాటికలు వాగులు, చెరువుల దగ్గర ఏర్పాటు చేశారు. వర్షాం కాలం వస్తే... అవి నీటిలో మునిగిపోతాని రైతులు తెలి పారు. కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల కమీషన్‌ల కోసం ఇష్టమొచ్చిన దగ్గర వీటిని నిర్మాణం చేశారు. తెల్కపల్లి మండలం నడిగడ్డ,పొల్మూరు,గుట్టలపల్లి,కల్వకుర్తి మండలం శుద్దకల్, మేడిపూర్‌లో నిర్మించిన శ్మశాన వాటికలు వాగుల్లోనే నిర్మాణం చేశారు., మేజార్టీ శ్మశాన వాటికలు నేటికీ వినియోగంలోకి రాలేదు.ముఖ్యంగా శ్మశాన వాటికలలో పెత్తందారి కులాలు తప్ప ఎస్సీ ఎస్టీ, బీసీలకు అవి ఏమాత్రం ఉపయోగ పడటం లేదు. ఇక చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో వేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు సేంద్రీయ ఎరువులను ఎక్కడా తయారు చేయడం లేదు. చేసిన నిర్మాణాలు మొత్తం నిరుపయోగకరంగా ఉన్నాయి.

రైతులు లేరు...అధికారులురారు. కోట్లుఖర్చు పెట్టినిర్మించిన పలు నిర్మాణాలు నిరుపయోగకరంగా మారాయి. రెండేళ్లైనా వినియోగంలోకి రాకపోవడంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. శ్మశాన వాటికలు, డంపింగ్‌యార్డులతో పాటు రైతు వేధికలు సైతం వెల వెలబోతున్నాయి. రైతు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిర్మాణాలు నేడు అంసాఘీక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి.మద్యం ప్రియులు, పేకాట రాయుళ్లు అసంపూర్ణ నిర్మాణాలలో ఉంటూ... ప్రభుత్వానికి ఇబ్బందులు కల్గిస్తున్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం చేపట్టి ఈ నిర్మాణాలను వినియోగంలోకి తీసుకరావాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

కాంట్రాక్టర్ల కోసమే ఈ నిర్మాణాలు

జిల్లాలో చేపట్టిన రైతువేదికలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు కేవలం కాంట్రాక్టర్ల కోసమే ఏర్పాటు చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎందుకు ఉపయోగం లోకి తేవడం లేదు. ముఖ్యంగా రైతుల అవగాహన కోసం నిర్మాణం చేపట్టి కోట్లు ఖర్చు చేసిన రైతు వేదికలను ఎందుకు ఉపయోగంచడం లేదో పాలకులు చెప్పాలి.

అభిలాష్‌రావు రంగినేని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పాదయాత్రకు అపూర్వ ఆదరణ : వంగ లక్ష్మణ్ గౌడ్





నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మొదటి విడత పాదయాత్రలో భాగంగా తెల్కపల్లి మండలం ఆలేరులో మంగళవారం ఇంటింటికి తిరిగి సామాజిక ఉద్యమ అవసరాన్ని గురించి వంగా లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. సామాజిక న్యాయం ద్వారానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అనేక పాలకవర్గాల పని విధానాన్ని మీరు చూశారు. ఇప్పుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు వచ్చిన జనసేన పార్టీని ఆదరించి చూడండి. సామాజిక న్యాయం యొక్క ఫలితాలు చూపిస్తామని తెలిపారు.పెద్దూరు ఆలేరులో ఇల్లు తిరిగి పరి పాలన విధానాన్ని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ విజన్ ద్వారా అభివృద్ధి చేస్తామని నమ్మబలికి నేరు నిరుద్యోగుల ఆశలు నీరు కార్చారని తెలిపారు. అన్నారు. ఒక్కసారి జనసేన పార్టీ కి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు గోపాస్ కుర్మన్న, గోపాస్ రమేష్, నారముళ్ళ రవీందర్, దేశమోని రాజేష్, సూర్య, లింగం నాయక్, వంశీ, జనసైనికులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాటం : యూటీఎఫ్

మిడ్జిల్ : ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ నరసింహులు అన్నారు. యూటీఎఫ్ మిడ్జిల్ మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో 2023-నూతన సంవత్సర యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి కుమార్ విడుదల చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షలు వెంకటయ్య మండల నాయకులు.రమేష్ ,విజయ్ కుమార్ రవికుమార్ ,రమేష్ కాటోని గడ్డ తండ, శ్రీనివాసులు , జానకమ్మ , ప్రభావతి , శ్రీశైలం ,రవిశంకర్ , కోట్యా , అనురాధ పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబ్ నగర్ : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , సీఐటీయూ చేపట్టిన రవణ రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ఒక ప్రకటనలో కోరారు. ఆర్టీసీ ది పరిరక్షించాలి మోటారు వాహన చట్టం2019 ములో సవరణలు చెయ్యాలని, కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తదితర యాప్‌లను దేశవ్యాప్తంగా తీసుకురావాలి తీసుకురావాలని, ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని తెలిపారు. పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు.హైవేలపై ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి కార్మికులు కోరిన చోట అద్దాలు పార్కింగ్లో స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రం ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికుల సంఘర్షణ యాత్ర గోడ పత్రికను మంగళవారం బాలానగర్లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ,ఆటో యూనియన్ నాయకులు బుచ్చయ్య, వినోద్, గోపాల్, రమేష్, జంగయ్య, శ్రీను, గణేష్, పాల్గొన్నారు..

భవిష్యత్తులో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం : మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

రానున్న రోజులలో ఆర్టీసీని మరింత బలో పేతం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు .మంగళవారం మహబూబ్ నగర్ బస్సు డిపోకు నూతనంగా కేటాయించిన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను కూడా ఇతర ఉద్యోగులలాగా భరోసా కల్పించే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచి స్తున్నారని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆర్టీసీలో అధునాతన సౌకర్యాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం



చర్యలు తీసుకుంటున్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత అతి పెద్ద అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ గా మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటైనందున జిల్లాలో ఆర్టీసీని కూడా పటిష్ట పరిచనున్నట్లు వెల్లడించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని తెలిపారు.వాటి అన్నింటిని అధిగమించేందుకు తాము కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సురక్షిత ప్రయాణానికి ఆర్‌టిసి నిదర్శనమని, ప్రైవేటు వాహనాలలో ప్రయాణించడం సురక్షితం కాదని అన్నారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్ పట్టణంలో సిటీ బస్సులతో పాటు ,ఎలక్ట్రిక్ బస్సులను కూడా నడిపేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.సి నర్సింహులు, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, రీజినల్ మేనేజర్ శ్రీదేవి, ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత,ఇతర అధికారులు,ఆర్‌టిఒ నరేష్ కుమార్,డి ఎస్ పి మహేష్ ,ఆర్‌టిసి నాయకులు జి ఎల్ గౌడ్ ,జి ఎస్ చారి,కొండయ్య,బసప్ప ,సాయి రెడ్డి, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలి :కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉద్యాన పంటలను విరివిగా పండించేందుకు అవకాశం ఉన్నందున జిల్లాను ఉద్యమ రూపంలో హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలని, జిల్లాలోని వివిధ బ్యాంకర్లు రైతుల వేమి లక్ష్యంగా 2023 24 ఏడాదికి వివిధ పంటలకు రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో డీసీసీబీ ఆధ్వర్యంలో 2023 -24 సంవత్సరానికి గాను వివిధ పంటలకు ఇవ్వనున్న పంట రుణాల పరిమితి పై ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



2023 -24 సంవత్సరానికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను త.చ తప్పకుండా బ్యాంకర్లు అమలు చేయాలని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతు ప్రాధాన్యతగా రుణాలు ఉండాలని కోరారు. అదే విధంగా జిల్లాలో పామా యిల్ తో పాటు, ఉద్యాన పంటలను విరివిగా పండిం చేందుకు అవకాశం ఉన్నందున జిల్లాను ఉద్యమ రూపంలో హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలని కోరారు. ఆర్ శెట్టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని, మండలాలలో మండల మహిళా సమాఖ్య భవనాలు ఉన్నందున ఆయా ప్రాంతాలలోని అవసరాలను బట్టి 5 నుండి 7 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాబార్డ్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన మహబూబ్ నగర్ జిల్లా వనరుల ఆధారిత రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం కే భాస్కర్, డిసిసి బ్యాంకు సీఈవో టి.లక్ష్మయ్య, ఎస్ బిఐ ఎజిఎం శ్రవణ్ కుమార్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం ఎం వి వి ఎస్ శ్రీనివాస్, షణ్ముఖ చారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, ,ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, పశు సంవర్ధక అధికారి మధుసూదన్ గౌడ్ , పిఎసిఎస్ చైర్మన్ లు, తదితరులు హాజరయ్యారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి
- భూత్పూర్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర
- బీఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాలు చేస్తున్నాడు : టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, అభిలాష్ రావు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ మహబూబ్ నగర్

భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భూత్పూర్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో వందలాది సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కలెక్టరేట్ వరకు చేరింది. అనంతరం కొంతమంది నాయకులను కలెక్టరేట్ కార్యాలయానికి పంపించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావుకు



అందజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అరకొరగా డబుల్ బెడ్ రూంలు ఇచ్చారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు డబ్బులు ముట్టితినే డబుల్ బెడ్ రూంలు ఇస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు భూత్పూర్ మండలంలోని ప్రతి తండాకు రోడ్లు వేయించాలన్నారు. కర్వెన ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 2014లో రుణమాఫీ చేస్తానని నమ్మించి గద్దెనెక్కిన పాలకులు ఆ మాటను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అదే నినాదంతో 2018 లో రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మనసును పక్క దారి పట్టించడానికి బీఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాలు చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, అభిలాష్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, భూత్పూర్ మండల అధ్యక్షుడు వెంకట నరసింహరెడ్డి, నాయకులు నవీన్, మదిగట్ల శ్రీనివాస్‌రెడ్డి, కొండా జగదీశ్వర్, సీజే బెనహర్, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ బాద్రి, సాయిబాబా, రాములుయాదవ్, అబ్దుల్ హక్, చంద్రశేఖర్ తోపాటు దేవరకద్ర నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





నవతెలంగాణ- మహబూబ్ నగర్

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం సమాజంలో వారికి భద్రత కోసం పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు నాయకులు మాణిక్యం రాజు అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల నివాళు లర్పించారు. ఆది విష్ణు జిల్లా నాయకులు మాణిక్యం రాజు సందర్భంగా మాట్లాడుతూ మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంప తులు విశ్వసించారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను, వేణు ,జహంగీర్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : నేటి విద్యార్థి యువత అందరూ కూడా సావిత్రిబాయి పూలే ఆశయ సాధన ముందుకు నడవవలసిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపా ధ్యక్షులు ఏ రాములు అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ బాలికల కళాశాలల్లో సావిత్రి బాయి పూలే 192 వ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్. అధ్యక్షుడు భరత్. ఉపాధ్యక్షుడు ఈశ్వర్. నాయకులు మణికుమార్ నందు శివ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజాపూర్ లో మంగళవారం ఘనంగా నివాళులు రాజాపూర్ జాతీయ రహదారి బస్టాండ్ కూడాలి వద్ద పలువురు నివాళులర్పించారు. ఆమెను రక్షించి ఆమెకు జన్మించిన యశ్వంతరావును దత్తత తీసుకొని పెంచిన మాతృదేవతామూర్తి సావిత్రీబాయి. వితంతువులకు బోడిగుండు కొట్టించి, చీకటి గదులకు పరిమితం చేసే అమానవీయ విచారకర విషయాలను తీవ్రంగా ఖండించారు.

మహబూబ్ నగర్ : బాలికలు మహిళలు సావిత్రిబాయి పూలే ఆశయ బాటలో నడవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి రాజు అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు 192వ జయంతి నిర్వహించారు.ఈకార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయకులు మధు అశోక్ ,రామకృష్ణ, శేఖర్ , కిరణ్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు

మిడ్జిల్ : చదువుతారనే సమాజంలో మార్పు వస్తుందని అణగారిన వర్గాల అందరికీ చదువు నేర్పడే లక్ష్యంగా సావిత్రిబాయి పూలే కృషి చేసిందని జెడ్పిటిసి శశిరేఖ బాలు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు నర్సింలు అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సై రాంలాల్ నాయక్, మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బరిగేల బుచ్చయ్య, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు,బాలయ్య,దేవయ్య,దానేలు ఉపాధ్యాయుడు సందీప్,నాయకులు వెంకట్ రెడ్డి, జంగయ్య, రాజేశ్వర్, గోపాల్, పర్వతాలు, బీమయ్య, తిరుపతి, లాలు, శ్రీనివాసులు, తిరుపతి నాయక్, జంగయ్య,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్:సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో విద్యా ,సామాజిక హక్కుల కోసం పోరాడుతాం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినం పురస్కరించుకొని జడ్చర్ల సీఐటీయూ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలదండ వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, కావలి పరశురాం, జడ్చర్ల టౌన్, కార్యదర్శి, నాగరాజు, మండల అధ్యక్షులు, బాల్ చెన్నయ్య,రమేష్,తిరుపతి, దన్ రాజ్,శివకుమార్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల పరిధిలోని మొకరలబాద్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మంగళవారం భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెంటయ్య,స్కూల్ చైర్మన్ లక్ష్మీ మైబు, ఉపాధ్యాయులు వెంకటయ్య, సుమిత్ర,విమల కుమారి,శ్యామలాదేవి,రేణుక,దీపిక విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : బడుగు బలహీన వర్గాలకు బడులు ఏర్పాటు చేసి చదువులు చెప్పిన తల్లి సావిత్రిబాయి పూలే అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ వీ కురుమూర్తి ఐద్వా అధ్యక్షురాలు పద్మ అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 193 జయంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి టిపిఎస్కే జిల్లా నాయకులు పి.కురుమయ్య మధులత,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో..

మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీఎం కేసీఆర్ నాయకత్వం లో మైనారిటీ ల సంక్షేమానికి చేస్తున్న కృషితో పాటు, మంత్రి డా.శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ అభివృద్ధికి చేస్తున్న నిర్విరామ కృషికి ఆకర్షితులై మంగళవారం పార్టీ కార్యాలయంలో అధికార బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. తెలంగాణ జమాతుల్ ఖురేషీ రాష్ట్ర అధ్యక్షుడు మొయిజ్ బాబు చౌదరి, ప్రధాన కార్యదర్శి ఫరీదుద్దీన్ ఖురేషీ, ఉపాధ్యక్షులు జనిమియా ఖురేషి లతో పాటు మహబూబ్ నగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ ఖురేషి, ప్రధాన కార్యదర్శి ఖాజా పాషా, జాయింట్ సెక్రటరీ ఉస్మాన్ ఖురేషి, మెంబర్స్ మహబూబ్ ఖురేషి, వాహెద్ ఖురేషి, గౌస్ ఖురేషి, మైనారిటీ యూత్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు సుమారు 200 మంది తెలంగాణ జమాయత్ ఖురేషి సంస్థ సభ్యులు, యూత్ సభ్యులున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వక్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు ఖాజా ఫయాజుద్దీన్ అన్వార్ పాషా, తక్కి హుస్సేన్ నేతృత్వంలో మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ మంజూరుకు మంత్రికి వినతి పత్రం అందజేశారు.

ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ల ఆవిష్కరణ



మహబూబ్ నగర్ : ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ల ను జిల్లా కేంద్రం లో మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్పీ ఆర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రత్యేకంగా వాల్, టేబుల్ క్యాలెండర్ లను రూపొందించి ప్రతి ఏడాది ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. తమ ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ దాదాపు 30 సంవత్సరాల నుంచి సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా ,కార్యదర్శి యాఖుబ్ , జావేద్ బేగ్ . మక్సూద్ , రాషెద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో శ్యామల విజేత

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



రాష్ట్రస్థాయి పాటల పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న గురుకుల ఉపాధ్యాయురాలు శ్యామల పలువురు అభినందించారు. సావిత్రి బాయి పూలే 192వ, జయంతి ఉత్సవాల సందర్భంగా విజ్ఞాన దర్శని నేతృత్వంలో మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ మెక్‌స్టెర్ ఆడిటోరియంలో జరిగిన ఉమెన్ టీచర్స్ ఫెస్ట్ 2023 రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ నంచర్ల పాఠశాలకు చెందిన సంగీత ఉపాధ్యాయురాలు కే.శ్యామల ప్రథమ బహుమతికి ఎంపికై తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర మహిళా కమిషనర్ కృష్ణకుమారి,ప్రముఖ ప్రకృతి కవి గాయకులు జయరాజ్, తెలుగు కోకిల గాయని భూదేవి, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రొఫెసర్ సుధాలక్ష్మి విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ తదితరుల చేతుల మీదుగా ప్రథమ బహుమతితో పాటు క్యాస్ అవార్డు సావిత్రిబాయి పూలే జ్ఞాపికను అందుకోవడం జరిగింది. విజేతగా నిలిచిన శ్యామలను సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఉన్నత అధికారులు, జిల్లాకు చెందిన గాయకులు, కవులు ప్రజా సంఘాల నేతలు అభినందించారు.

' సమాజానికి ఆదర్శంగా నిలవాలి '

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్



సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఖానాపూర్ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. జడ్పీహెచ్ఎస్ కారుకొండ పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల, సమాజం పట్ల, జీవితం పట్ల బాధ్యత తెలియాలని సేవా కుమార్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ శ్రీనివాస్ ముదిరాజ్ యువకుడు ఎన్నో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వాటన్నిటినీ కాదనుకొని సామాజిక సేవని ముఖ్యంగా భావిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తూనే ఉంటాడు, సహాయ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానం, చేయడం తెలిసిన వారితో చేయించారన్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ చేయిస్తూ వారి ప్రాణాలను కాపాడుతూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడని తెలిపారు. అనేక కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.

IN THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE NAGARKURNOOL DISTRICT,AT : NAGARKURNOOL
O.S.NO. 688 of 2022

Between
Sumith Reddy Potula, and another ...Plaintiffs
AND
Golla Mallaiah and 2 Ors .....Defendants

To
1.Golla Mallaiah S/o Golla Ganganna Aged about 75 years, Occ: Buiness R/o. Charlaitkyala Village,Nagarkurnool Mandal and District.
2.Golla Ramakrishna S/o. Golla Ganganna,Aged about 69 years, Occ: Advocate,R/o Nagarkurnool Housing Board,Near Venkateswara Swamy Temple,Nagarkurnool Town and District.
3. Golla Kumar S/o Golla Ganganna Aged about 72 years, Occ: Business, R/o. Nagarkurnool Town and District

Take Notice that you are Defendants O.S.No.688/2022 on the file of the Hon'ble Principal Junior Civil Judge Nagarkurnool at Nagarkurnool Hon'ble Principal Junior Civil Judge: Nagarkurnool at Nagarkurnool has ordered, for your appearance on 11-01-2023 in OS No.688/2022 and in case of your absence, you will be set-exparte and decided in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that part and parcel of the 16'-0" (Sixteen) ft wide passage/Road situated on and passing through Sy No 34 admeasuring Ac 1-20 Gts and Sy.No.41 admeasuring Ac.1-18Gts situated in Deshiyala Village, Nagarkurnool Mandal and District and bounded as follows:North: PWD Road,South: Land in Sy.No.31 and 41
East: Land in Sy No.31 and 41
West: Land in Sy No.31 and 43
Advocates, Solicitors and

Sd/-
Neeraj Naidu
Advocates,Solicitors and Legal Consultants,F.No.8113,Janapriya Mahanagar Apartments,Balapur X Roads, meerpet,Hyderabad,Ph:7799342595.



క్యాలెండర్ ఆవిష్కరించిన డిఐఈఓ

నవ తెలంగాణ వనపర్తి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ వనపర్తి జిల్లా తెలంగాణ స్టేట్ 2022 -23 సంవత్సరానికి సంబంధించి నూతన క్యాలెండర్ ను డిఐఈ ఓ జాకీర్ హుస్సేన్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్స్ మద్దిలేటి, ఉమామహేశ్వర్, ఏ. వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన

పెబ్బేరు : పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చైల్డ్ లైన్ 1098 ప్రాముఖ్యత గురించి ఏవిధంగా సహాయపడుతుంది అనే విషయాల గురించి ఎస్సై రామస్వామి, వనపర్తి షీ టీం ఎస్సై స్వాతి, అవగాహన కల్పించారు. సిబ్బంది ద్వారా సైబర్ క్రైమ్ గురించి, ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ముఖ్యమైన సమాచారం సమాజంలో జరుగుతున్న అంశాలపై దుర్ఘటనలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ యాదగిరి, ఉపసర్పంచ్ భాస్కర్, అశోక్, శివ శంకర్, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు, గ్రామ వాడ మెంబర్లు, విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. ఈ నెల 18 నుండి మొదలుకానున్న నేపథ్యంలో వనపర్తి కలెక్టరేట్లో మంత్రి హరీష్ రావుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులతో మాట్లాడుతూ కంటి వెలుగు కు సంబంధించి జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు.



క్షణికావేశంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన స్వామి అలియాస్ సోమన్న బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. విషయంపై గ్రామస్తులు పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం స్వామి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగో లేకపోవడం, మద్యం సేవించడం వలన క్షనికావేశంతో సోమవారం రాత్రి బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్ల ఉన్నారని, అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు నుండి వనపర్తికి పోవు వనపర్తి డిపో బస్సు మదనపురం దగ్గరత్రుటిలో ప్రమాదం నుంచి బయటపడింది. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం. మంగళవారం ఉదయం ఆత్మకూరు నుంచి వనపర్తి బయలుదేరిన బస్సు4532 వనపర్తి సమీపంలోని గురుకుల పాఠశాల దగ్గర బస్సు యొక్కవెనికి రెండు టైర్లు బయటికి రావడంతో బస్సు వైపు ఒక వైపు వెళ్లడం శబ్దం రావడంతో తక్షణమే బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలుపుదల చేసి ప్రయాణికులను కిందికి దింపడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. లేకుంటే బస్సు మధ్య గల ఇరుసు పగిలి , బస్సుపల్టి కొట్టే ప్రమాదం ఉండేదని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.

ఉమ్మడి మండలాల్లో 92 ఎమ్మెల్సీ ఓటర్లు

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు,అమరచింత రెండు మండలాల్లోని ఉపాధ్యాయ నియోజక వర్గ ఓటర్లకు సంబంధించి 92 గా ఉన్నారని డిప్యూటీ తహసీల్దార్ చాణక్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల జాబితా సంబంధించి మొత్తం 92 అందులో స్త్రీలు 39 పురుషులు 53గా మొత్తంగా 92 మంది ఉన్నారని వీరికి ఆత్మకూరు పట్టణంలో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- పెబ్బేరు

టీఎస్ యూటీఎఫ్ పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఆర్సి నందు 2023 నూతన సంవత్సరపు డైరీ, క్యాలెండర్స్‌ను మండల విద్యాధికారి జయ రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య మాట్లాడుతూ 2023 సంవత్సరంలో పదోన్నతులు బదిలీల షెడ్యూలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ డిఏ లను మంజూరు చేయాలన్నారు. అలాగే పిఆర్సి బకాయిలను, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, మండల ప్రధాన కార్యదర్శి బి నరసింహ, ఉపాధ్యక్షులు వెంకటేష్, గౌరవాధ్యక్షుడు బుసిరెడ్డి, శ్రీరంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ సీనియర్ నాయకులు చంద్రయ్య,శ్రీనివాసులు, రంగయ్య ,నాయకులు బీసన్న, చిన్న స్వామి, మల్లికార్జున్,నాగ శేషు, నాగేంద్రం,నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ- అమరచింత

అమరచింత మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవాన్ని అయ్యప్ప స్వామి భక్తులు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం హర హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయము నుండి అయ్యప్ప స్వాములు అయ్యప్ప పల్లకి సేవను పురవీధుల గుండా కలశం అయ్యప్ప ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో భక్తజనం జన సందోహల మధ్య ఊరేగింపుగా ఘనంగా నిర్వహించారు. అమరచింతలో మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామి సన్నిధిలో హరహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి గుడి సముదాయ నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముదిరాజ్ రమేష్,, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, వీరితో పాటు టిఆర్ఎస్ నాయకులు, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు మనోహర్ రాజు శెట్టి, మేరువ రాజు, అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయ పాలన పాటించాలి: ఎమ్మార్వో

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం మధ్యాహ్నం ఆత్మకూరు మండల పరిధిలోని రేషన్ డీలర్ల సమావేశాన్ని తహసీల్దార్ సింధుజ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు అందరూ సమయపాలన పాటించాలని తెలిపారు. స్టాకు పట్టికను ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీలర్లు బాలస్వామి, లక్ష్మణ్ ,స్వామి, కార్యాలయ సిబ్బంది డీటీలు తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం '

నవతెలంగాణ -అమరచింత

పంచాయితీ రాజు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న భారత రాష్ట్ర ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ. సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం వేసిన నిధులను అక్రమంగా దారిమళ్లించడం సరైన పద్ధతి కాదని ఆయన ఆరోపించారు. ఈ పద్ధతి సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ ప్రభుత్వం పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా ఈనెల రెండవ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడమన్నారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ నాయకులను వెళ్లకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టు చేయించి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పరిపాలనలో సర్పంచుల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ రాజ్ నిధులను వారి ఖాతాలోనే వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధమ్ కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని తెలిపారు. రైతుల రుణాలన్నీ ఏక కాలంలో రుణమాఫీ చేయాలన్నారు. పేద రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తుల వారికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని కోరారు .పెండింగ్లో ఉన్న రైతుబంధును రైతులకు వెంటనే అందించాలన్నారు. ధరణి తప్పిదాలను సరిచేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, గోపి, జిల్లా నాయకులు రాజు, వేణుగోపాల్, దేవేందర్, రాజు, బాలయ్య నాయక్, ఎం కృష్ణయ్యమహబూబ్ బాషా,రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు తప్పని అవస్థలు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రైతులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు సహాయాన్ని తీసుకోవడానికి రైతులు అవస్థలు తప్పడం లేదని రైతులు వాపోయారు. రైతులు డబ్బులు తీసుకోవడానికి(సిఎస్పి) కస్టమర్ సర్వీస్ పాయింట్లకు బారులు తీరుతున్నారు. బ్యాంకులో 20వేలపైన ఉంటేనే ఇస్తారని కావున సర్వీస్ పాయింట్లకు బారులు తీరుతున్నారు.కొంతమంది రైతుల ఖాతాలు నిలుపుదల, పనిచేయడం లేదని రైతులు విలేకరులకు తెలిపారు. ఇట్టి విషయమై బ్యాంకు సిబ్బందిని సంప్రదించగా ఖాతాదారులు తమ ఖాతాలను ఆధునికరించుకోవాలని అదేవిధంగా కనీసం ఆరు నెలలకు ఒకసారి డబ్బులు వేయడం తీయడం చేస్తూ ఉండాలని తెలిపారు, కొంతమంది ఖాతాదారులు గత కొంతకాలం నుండి ఎలాంటి లాభాలు దేవిలు చేయకపోవడంతో అకౌంట్లు నిలుపుదలగా ఉన్నాయని వారు అన్నారు. ఆధునీకరణ నిమిత్తం వారి అకౌంటుకు ,ఆధార్ కార్డుతో ,ఖాతాదారుడు సర్వీస్ పాయింట్ దగ్గరికి వెళ్లి(ఈకేవైసీ)చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత అట్టి పత్రాలను బ్యాంకులో ఇచ్చినట్లయితే ఖాతాలను ఆధునీకరిస్తామని అప్పుడు డబ్బులు తీసుకోవడానికి సులభతరం అవుతుందని పేర్కొన్నారు. . కానీ రైతులు మాత్రం అవస్థలు తప్పడం లేదని పేర్కొన్నారు.



అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎంపీపీ

నవతెలంగాణ- చిన్నంబావి

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలన కొనసాగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉందని దీన్ని గుర్తించి అధికారులు నడుచుకోవాలని మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ అన్నారు.మంగళవారం చిన్నంబావి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ఆమె మిషన్ భగీరథ, ఇరిగేషన్, విద్యాశాఖ, వైద్యశాఖ, ఐసిడిఎస్, సివిల్ సప్లై కల్యాణ లక్ష్మి చెక్కుల కు సంబంధించిన పలు శాఖలపై సమీక్షించిన ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న ప్రజాసమస్యలు పరిష్కరించ కుండా గత మూడు సభల నుండి అదే ధోరణి అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని ఆమె అన్నారు. ఇరిగేషన్ శాఖ సమీక్షలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని, డిసెంబర్ వరకు మాత్రమే సాగునీరందించే అవకాశం ఉన్నప్పటికీ, వారబంది పద్ధతిలో నీటిని అందిస్తామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు తాగునీరు రావడం లేదని సభ్యులు మండిపడ్డారు. అలాగే ఇప్పటికే గ్రామాలలో పనులు పూర్తయిన వాటికి బిల్లును చెల్లించకపోవడంతో గ్రామ సర్పంచులు ఆగ్రహించారు. అయ్యవారిపల్లి, అమ్మాయి పల్లి, పెద్ద దగడ గ్రామాలకు చెందిన సర్పంచులు.. అధికారులను నిలదీశారు. స్పందించిన అధికారులు మరియు ఎంపీపీ వీలైనంత త్వరగా పెండింగ్ నిధుల మంజూరుకు కృషి చేస్తామని, జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ప్రస్తావించి నిధులు మంజూరు చేస్తామని వారు హామీ ఇచ్చారు. సమీక్ష సమావేశానికి హాజరుకాని పలువురు అధికారులపై ఆమె మండిపడ్డారు. అభివృద్ధి పనులలో ఏమైనా అవకతవకలు జరుగుతే పూర్తి బాధ్యత అధికారులదే అన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి పెండింగ్ పనులు మరియు బిల్లులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకట రమణమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు,ఎంపీడీవో రవినారాయణ, వైస్ ఎంపీపీ పుష్పలత పాల్గొన్నారు.



' చదువుల తల్లి సావిత్రిబాయి పూలే '





నవ తెలంగాణ- వనపర్తి

సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో విద్యా సామాజిక హక్కుల కోసం పోరాడుతామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల అన్నారు. వనపర్తి జిల్లా సెంటర్లో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినం పురస్కరించుకొని భగత్ సింగ్ నగర్ లో ఆమె చిత్రపటానికి సుగుణమ్మ పూలమాల వేసి నివాళి అర్పించారు. లక్ష్మీనరసింహ కాలనీలో సావిత్రిబాయి చిత్రపటానికి సుశీలమ్మ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్, లక్ష్మీ నరసింహ కాలనీ మహిళలు భాను, నారమ్మ, చెన్నమ్మ, రాధా, శోభ రాణి, బాలమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణ కోసం తన జీవితాంతం కృషి చేసిన మహిళ సావిత్రిబాయి పూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా ఘణంగా నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో అమలు చేస్తూ సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

పెబ్బేరు :భారతదేశంలో మొట్టమొదటిమహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి మాతా సావిత్రిబాయి పూలే 192 వ జయంతి ఉత్సవాలు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోపెబ్బేరు పట్టణం సుభాష్ చౌక్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ సత్యం సాగర్, జిల్లా ఇంచార్జి గణపురం కృష్ణయ్యమండల కన్వీనర్ గుడిసె రాంబాబు మహిళా కన్వీనర్ బండారి సుజాత నాయకులు తెలుగు గట్టమ్మ అశోక్ కార్యకర్తలుపాల్గొన్నారు.

చిన్నంబావి : మండల కేంద్రంలో మంగళవారం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దేవని రాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు బూరుగుల మునిస్వామి, అసెంబ్లీ కార్యదర్శి బొల్లి కుర్మయ్య , మండల ఉపాధ్యక్షుడు బాలు, సాయి, బక్కి రమేష్, ఎం కృష్ణ, ఉదయ్ కుమార్, మొలకలపల్లి రామకృష్ణ, తగరం బాలకృష్ణ ,రాము, చిక్కేపల్లి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: దుంపాయి కుంటలో కొనసాగుతున్న గుడిసెల భూ పోరాటంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కేవీపీఎస్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ పూల మాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ ,బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్న, ఎస్ లక్ష్మణ్, ప్రభాకర్,సైమన్, చిట్టెమ్మ ,ఆశ బి ,సులోచనమ్మ, మన్నెమ్మ, మార్తమ్మ పాల్గొన్నారు.

అమరచింత: అమరచింత మండల కేంద్రంలో జిఎస్ భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ, మండల ఉపాధ్యక్షులు వినయ్, చందు కుమార్ ,అక్బర్, రమేష్, శ్రీనాథ్, శివ వీరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

పెబ్బేరు : ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని టీఎస్ యుటిఎఫ్ పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కస్తూర్బా గాంధీ విద్యాలయం పెబ్బేరు నందు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా అధ్యక్షతన జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా "సమాజ పురోగమనలో విద్య - పూలే దంపతుల దురదృష్టి" అనే అంశంపై విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు అలాగే "బాలిక భద్రత మన కర్తవ్యం" అనే అంశంపై బాలికలకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా నాయకులు తిమ్మప్ప, చెన్నకేశవులు, ఎం జె పి ప్రిన్సిపల్ అనుకరణ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ,యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ గౌరవాధ్యక్షులు బుసిరెడ్డి ఉపాధ్యక్షులు వెంకటేష్ చిన్నస్వామి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిజాలను వెలుగులోకి తెచ్చే పత్రిక 'నవతెలంగాణ '

- జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్



నవతెలంగాణ - కొత్తకోట

నిజాలను వెలుగులోకి తెచ్చే పత్రిక నవ తెలంగాణ దిన పత్రిక అని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట సింగిల్ విండో కార్యాలయంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్ నాగశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి కృష్ణయ్య, తహసీల్దార్ బాల్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ దినపత్రిక కమ్యూనిజం భావాలను కలిగిఉందని అన్నారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగిన నవతెలంగాణ పత్రిక వెలుగులోకి తెస్తుందన్నారు. .కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, ఖజమైనోద్దిన్, తిరుపతయ్య, రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మిషేక్, వసీం, అద్వానీ శ్రీను, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు సుభాష్,హన్మంత్ యాదవ్,ఉద్యమ నాయకుడు శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ దారమోని నాగరాజు, వినోద్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

'ప్రతి మండలంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు '



నవతెలంగాణ- వనపర్తి

క్రీడలు మానసిక ఆనందం, శారీరక దృఢత్వం కలిగిస్తాయని ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతి మండలంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సూచించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన " జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నదని, క్రీడలను, విద్యను ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. యువతకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుర్కొనే వారని, ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుతో వారు శిక్షణ పొంది ఉన్నత లక్ష్యాలను అధిరోహించ వచ్చునని ఆయన తెలిపారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రెహమాన్ మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకున్నట్లైతే శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని ఆయన అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకర జీవన శైలి అలవడుతుందని, క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, యువజన, క్రీడల శాఖ సిబ్బంది, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'చంద్రయ్య ఆశయ సాధన కోసం కలిసినడుద్దాం '



వనపర్తి : ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన సిపిఐ రాష్ట్ర నాయకులు డి చంద్రయ్య ఆశయ సాధన కోసం కలిసి నడవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, బోస్ పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ముందుగా నేతలు చంద్రయ్య పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మంగళవారం బ్రహ్మంగారి వీధిలో చంద్రయ్య ఇంటి వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. దశాబ్దాలుగా కమ్యూనిస్టుగా పేదల పక్షాన, ప్రజా సేవకు అంకితమై న్యాయం, ధర్మం కోసం వనపర్తి గుడిసెల పోరాటం, చర్మకారుల షాపుల కోసం, మెడికల్ ఎంప్లాయిస్ హక్కుల కోసం పోరాటం మచ్చుకు కొన్ని ఉదాహరణలని కొనియాడారు. పార్టీ కార్యాలయం ఆయన కృషి ఫలితమేనని పేర్కొన్నారు. పార్టీపెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. పేద ప్రజల గొంతుక మూగబోయిందన్నారు. ఆయన మరణం పార్టీకి పేద వర్గాలకు లోటు అన్నారు. ఆయన ఆశయ సాధనకు పాటుపడడమే నిజమైన నివాళి కాగలదన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనందుజీ, సిపిఎంఎల్ (ప్రజా పంథా) జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు మండ్ల రాజు, డి. కురుమయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెన్న రాములు, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, దళిత సంఘం జాతీయ నాయకులు డాక్టర్ కృష్ణయ్య, దళిత అభివృద్ధి కమిటీ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేటి జడ్పిటిసి వెంకటయ్య, ఉమ్మడి జిల్లా వివిధ మండలాల నుంచి రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు వార్ల వెంకటయ్య, జయ, బషీర్, శ్రీరామ్, గోపాల్ బాలస్వామి, చంద్రమౌళి, భాస్కర్, కుర్మయ్య, రాబర్ట్ కుతుబ్, చంద్రమౌళి, శాంతమూర్తి, జగదీష్, శివకుమార్, మల్లేష్, మాషప్ప తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ జాతీయ, రాష్ట్ర నేతల సంతాపం

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. చంద్రయ్య మృతి పట్ల సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, జాతీయ నేత సురవరం విజయలక్ష్మి ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకట్రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్ల నరసింహ, డి. చంద్రయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించారు ఈ మేరకు సందేశాలను పంపారు. ప్రజల గొంతుకు గా పని చేశారన్నారు. బడుగు వర్గాల కోసం నిరంతరం పోరాడే నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, ప్రగాఢ సంతాపాన్ని కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి : టిఎస్ యూటిఎఫ్ 2023 డైలీ క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాషా, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు, జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ సెక్షన్లను వనపర్తికి వచ్చేటట్టుగా చూడాలని జిల్లాకలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ .రవి ప్రసాద్ గౌడ్, డి ,కృష్ణయ్య నాయకులు అరుణ, లక్ష్మి గౌడ్, బి.నరేందర్, బి వెంకటేష్, తిమ్మప్ప,ఎస్.వెంకటయ్య, ఎం కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సూరయ్య ,జి.కృష్ణ,శంకర్ నాయక్, నరసింహ అక్బర్, ప్రవీణ్, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళా మృతి

నవతెలంగాణ మహమ్మదాబాద్

చిన్నపాటి గొడవ ఓ మహిళ మృతి చెందిన సంఘటన గాదిర్యాల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మంగలి మమత(22) భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో ఇంట్లోనే ఉరేసుకున్నది.ఇది గమనించిన భర్త శ్రీనివాస్, మమతను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆటో లో తరలించి ఉండగా ఆసుపత్రిలో మృతి చెందిననట్లు గ్రామస్తులు తెలిపారు. మమతకు ఇద్దరు సంతానం కాగా ఆరు నెలల బాబు ఉన్నట్లు తెలిపారు.

బాధితకుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్‌లో కల్తీ మద్యం తాగి మృతి చెందిన నాగర్ కర్నూల్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన బతికే నరసింహ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు మాముళ్ల మత్తులో తనిఖీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కల్తీమద్యం విక్రయిస్తున్న వైన్ షాప్ సీల్ చేయాలని డిమాండ్ చేశారు.

కల్తీ మద్యం విక్రయిస్తున్న షాపులపై చర్య తీసుకోవాలి

• సీపీఎం మండల కార్యదర్శి జి.అశోక్



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఒకేరోజు కల్తీ మద్యం సేవించి ముగ్గురు మరణించడం దుర్మార్గమని ఇలాంటి మద్యాన్ని అమ్ముతున్న బెల్టు షాపులపై చర్య తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జి.అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని , మద్యం షాపులోనే మద్యం సేవించే అవకాశాన్ని యజమానులు కల్పిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం ఎక్కడి నుండి సరఫరా అవుతుందో అధికారులు గుర్తించాలని ఈ మరణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో

మౌలిక వసతులు కల్పించాలి

• జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథనీరు, విద్యుత్, మౌలికవసతులు కల్పించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లబ్దిదారుల ఎంపిక, పంపిణీపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో 192, అచ్చంపేట పట్టణంలో 150, కల్వకుర్తి పట్టణంలో 240 ఇండ్లు పూర్తి అయ్యాయని, వాటి పంపిణీకి కావలసిన పనులన్నీ పూర్తి చేసి ఉంచాలన్నారు. అదేవిధంగా పెద్ద ముద్దునూరు 30, గన్యాకుల 25, వనపట్ల 20, ఇంద్రకల్ 20, తాడూర్ 104 ఇండ్లు పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపిక జరగాలన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంపిణీ చేసేందుకు అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. జిల్లాలో నిర్మాణ దిశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ సమావేశంలో పిఆర్ ఈఈ దామోదర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్, ఆర్డీవోలు నాగలక్ష్మి, హనుమాన్‌నాయక్, పాండు నాయక్, రాజేష్‌కుమార్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, ఆర్అండ్‌బి డిఈ రమాదేవి, విద్యుత్ మున్సిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. డైరీలో రెవెన్యూ చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన విలువైన సమాచారం పొందుపరిచారని కలెక్టర్ సంఘం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ ఉద్యోగుల అధ్యక్షులు యం.శ్రీనివాసులు, కార్యదర్శి వెంకటరమణ, అసోసియేటివ్ ప్రెసిడెంట్ ఖాజా మైనుద్దీన్, రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్ రఘు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి టీఎంఎల్ మేళా

నవతెలంగాణ- తాడూర్

మండల కేంద్రంలోని ఇంద్రకల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మండల స్థాయి తొలిమెట్టు టీ ఎం ఎల్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి అతిథులుగా గోవిందరాజులు డిఇఓ జడ్పిటిసి రోహిణి ఎంపీపీ శ్రీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారుచేసిన టి ఎల్ ఎం పరిశీలించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన్ అందించడం కోసం సులభతరంగా అర్థమయ్యే విధంగా వారు తయారు చేసిన సామాగ్రి బాగుందని అన్నారు కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం తో విద్యార్థులు చక్కగా అవగాహన ఉంటారని అన్నారు అదేవిధంగా తమరి పాఠశాలలో కూడా ఈ మెటీరియల్ ను ఉపయోగించి బోధన చేయాలని అలాంటప్పుడే ఈ మేళ ఉపయోగ ఉంటుందని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యార్థులకు భవిష్యత్తు బాటలు వేయాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రాఘవేందర్ రెడ్డి రాము మురళీకృష్ణ శ్రీనివాస చారి విష్ణుమూర్తి ఏ లక్ష్మయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల తెలివితేటలను వెలికి తీయాలి

డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ-తాడూర్

తాడూరు మండల పరిధిలోని జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ గోవిందరాజులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయరాదన్నారు. బాగా చదివి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎంఈఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సోషల్ టాలెంట్ ను బయటికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రోహిణి శ్రీదేవి వైస్ ఎంపీపీ శివలీల జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, వాస శ్రీనివాస్‌రెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఏ.లక్ష్మయ్య, విష్ణుమూర్తి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాంఘీక శాస్త్రం టాలెంట్ టెస్టు

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సాంఘీక శాస్త్రం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బలరామకృష్ణారావ్ మాట్లాడుతూ సమాజంపై అవగాహన, నిత్యం జరుగుతున్న సంఘటనలు, కరెంటు ఎఫైర్స్ మొదలైన వాటిని క్షుణ్ణంగా అధ్యయన చేస్తూ పోటీపరీక్షలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు స్వప్న, కవిత, ప్రవీల, కృష్ణయ్య , శ్రీధర్ పాల్గొన్నారు.

రక్షిత మహిళా సొసైటీకి అవార్డు

నవతెలంగాణ -అచ్చంపేట రూరల్

రాష్ట్రస్థాయిలో బీసీ మహిళా సంక్షేమ సంఘం వారు నిర్వహించిన సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలలో అచ్చంపేటకు చెందిన రక్షిత మహిళా సొసైటీకి రెండోసారి అవార్డు దక్కడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డు మాపై మరింత బాధ్యత పెంచిందని రక్షిత మహిళా సొసైటీ అధ్యక్షు రాలు చేపూరి జయమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ మహిళా సంక్షేమ సంఘం హైదరాబాద్ వారు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో డాక్టర్ హేమలత రక్షిత మహిళా సొసైటీ తరపున అవార్డును అందించారని తెలిపారు.

గిరిజన సంఘం సభ్యత్వం తీసుకున్న ఎంపీపీ

నవతెలంగాణ -కొల్లాపూర్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమన్ నాయక్, ఎంపీపీ బొజ్జ నాయక్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన సంఘ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ గిరిజన సంఘం అధ్యక్షుడు పి.గోవిందునాయక్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, కొల్లాపూర్ టౌన్ కార్యదర్శి తిరుపతి నాయక్, నాయకులు కె.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంసెట్ కోచింగ్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఐఈఈ ఆదేశానుసారం ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్ తరగతులు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ జి వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు.



కల్వకుర్తిపై కసిరెడ్డి ఫోకస్..!



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీ చేయడమే లక్ష్యంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ...పలు అభివృద్ధి పనుల్లో పాలు పంచుకుంటూ.. ఆపద సమయాల్లో తానున్నానంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

• వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా నియోజకవర్గంలో విస్తృత పర్యటన
• కల్వకుర్తికి సాగునీరు తేవడంలో కీలక పాత్ర
• అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పది నెలల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు ఊపందుకున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలని విద్యాసంస్థల అధిపతి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి భావించినా చివరి నిమిషంలో పార్టీ బీఫాం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు దక్కింది. ఈసారి అలాంటి పరిస్థితి లేదన్న అభిప్రాయం ఎమ్మెల్సీ అనుచరులు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గెలుపు గుర్రాలకే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డికి ఈసారి అవకాశం వస్తుందనే అభిప్రాయం వారు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం పలుసార్లు నిర్వహించిన సర్వేలలో సైతం ఎమ్మెల్సీ మొదటి స్థానంలో ఉన్నారనే సమాచారం. దీంతో ఆయన ఈసారి ఎలాగైనా పోటీచేసి గెలవాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ఆపద సమయాల్లో తానున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు భరసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

సాగునీరు తేవడంలో కీలక పాత్ర

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పూర్తి చేయించి నియోజకవర్గ రైతుల పొలాలకు సాగునీరందించిన ఘనత కసిరెడ్డి నారాయణరెడ్డికే దక్కుతుందనే అభిప్రాయం రైతులలో బలంగా ఉంది. కేఎల్ఐ నీరు నియోజకవర్గ సమీపంలోకి వచ్చినా నియోజకవర్గంలో పారించేందుకు దుందుభి వాగు అడ్డంకిగా మారడంతో నియోజకవర్గ రైతులకు నిరాశే మిగిలింది. దీంతో కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి సొంత ఖర్చులతో చిలువేరు సమీపంలో దుందుభి వాగుపై అక్విడెడ్ నిర్మించడంతో కృష్ణా జలాలు వాగు దాటి మా పొలాల్లో పారుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు రావడం వల్ల ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడమే కాకుండా భూముల విలువ పెరిగిందంటున్నారు.



సాగునీరందించిన

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఉమ్మడి జిల్లాతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి పెద్ద ఎత్తున చెక్కులు పంపిణీ చేస్తున్నారు. ప్రతిరోజు ముగ్గురు నలుగురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయిస్తున్నాడని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. దీంతో పాటు పేద విద్యార్థులకు తనవంతూ సాయం చేస్తూ విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి నియోజకవర్గ ప్రజల ఆశిస్సులతో గెలుపొందుతారని ఆయన అనుచరగణం ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

• నివాళులర్పించిన అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్త్రీ విద్య కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు.



నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ డీఈవో కార్యాలయంలో సావిత్రిబాయి జయంతి వేడుకలో సెక్టోరియల్ అధికారి సూర్య చైతన్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి ఈశ్వరప్ప, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, నాగేందర్, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్లు శెట్టి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి, రవి యాదవ్, ప్రత్యేక అధికారులు సైదా భాను, శారద, స్వర్ణలత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో జడ్పీ చైర్పర్సన్ శాంతాకుమారి, జెడ్పి సీఈఓ ఉష, డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సత్యనారాయణ, వెంకటయ్య , సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంపల్లి అశోక్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతపల్లి సత్యనారాయణ, సిఐటియు నాయకులు మేస్త్రి అశోక్, రాజు, రాములు, కృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఇంటర్ విద్య నోడల్ అధికారి జి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు, అధ్యాపకులు రవి ప్రకాష్ ,వెంకట్ రెడ్డి, వసంత కుమార్, యూనిస్, నరసింహారావు, రాజయ్య ,హరిత ,శిరీష, జమాల్ హిప్స,తస్కీన్ ,పరమేశ్వరి ,రాణి ,అరుంధతి, బిల్కీస్, ఆంజనేయులు, కిరణ్, ఫరూక్ సిద్ధికి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ బోధనేతర సిబ్బంది మంజుల, కృష్ణయ్య ,వెంకటేష్ ,పాండు ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోనిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి కురుమయ్య ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా నోడల్ ఆఫీసర్ అయిన డి. కుర్మయ్యను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, రవికుమార్, హనుమంత రెడ్డి, శేఖర్ బాబు, యాదగిరి, సురేష్ జహీర్ సుదర్శన్, మొదలైన వారు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్‌చారి , బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలంలో సంఘం నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ వెంకట్ సెట్టి, వార్డెన్ చెన్నయ్య, నరసయ్య, పాండురంగయ్య శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిఎల్ ఆర్ విద్యాసంస్థలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వి.రాజమహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు ఏ. వెంకటేశ్వర్లు, ఉమాపతిరెడ్డి, టీ.చంద్రకళ, బాబయ్య, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినపల్లి: మండలంలో బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్, ప్రధాన కార్యదర్శి వట్టెపు శివకృష్ణ, శాయన్ పేట రాములు, బహుజన కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరమణ, బాలరాజ్, యాదయ్య, నిరంజన్, అనిల్, విక్రమ్, వంశీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలం గుడ్ల నర్వ యుపిఎస్ పాఠశాలలో క్లాస్‌మెంట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన , చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బయ్య, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సుధారాణి, నాగేశ్వరరావు, క్లాస్ మెంట్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కందూరి లక్ష్మణస్వామి, కోశాధికారి వీరాచారి పాల్గొన్నారు.

అచ్చంపేట : నియోజకవర్గంలో ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. పట్టణంలో బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరీ శంకర్, వెంకట్ రెడ్డి, కాశన్న యాదవ్, నర్సయ్య యాదవ్, రగవులు,భారత్ కుమార్, రాజగోపాల్,ఖాదర్ ,మహేష్, దశరథ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

తాడూర్: మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి, తాడూరు, మేడిపూర్, ఇంద్రకల్ తదితర గ్రామాల్లోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి తెలంగాణ గిరిజన సంఘం నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈ గోవిందు నాయక్.ఎస్ అశోక్ టౌన్ అధ్యక్ష కార్యదర్శి ఎం తిరుపతి నాయక్. కే శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సర్పంచ్ రాము నాయక్ యం. గోపి నాయక్ ఎస్. రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణచౌకు వద్ద సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని రాజు , నాయకులు రాఘవేంద్ర , శివ , కురుమయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవరపాగ శివ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు కదిరేపాడు కృష్ణయ్య, అసెంబ్లీ ఇంచార్జి కేశపాగ వెంకటేష్, కదిరపాడు కృష్ణ, మండల అధ్యక్షులు శివ, మండల ఉపాధ్యక్షులు ఆదిదానయ్య , జై భీమ్ శంకర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం వద్ద కెవిపిఎస్, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వాణి, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.హనుమంతు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్, ఐద్వా నాయకురాలు డి లక్ష్మి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఎల్ల గౌడ్, మహిళా సంఘం నాయ కురాలు, సిఐటియు ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు శివలీల, వసంత,చిట్టెమ్మ చెన్నమ్మ, అమ్ములమ్మ ,మమత భీమమ్మ, పద్మ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: మండలంలోని మరికల్ గ్రామపంచాయతీ సర్పంచ్ హనుమంతు బీసీ సంక్షేమ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లపల్లి జగన్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్ద విజయ్ కుమార్ స్వేరో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షుడు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు లక్ష్మయ్య పంచాయతీ కార్యదర్శి యాదయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కృష్ణయ్య కారోబార్ ఉప సర్పంచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.





'సంఘర్ష జీపుయాత్ర జయప్రదం చేయండి'

నవతెలంగాణ- కందనూలు



రవాణా రంగ కార్మికుల సంక్షేమ పరిరక్షణకై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జీప్ జాతాను జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్ల అడ్డ దగ్గర బస్టాండ్ లోని ఆటో అడ్డాల దగ్గర జీపు యాత్ర గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 25 లక్షల మంది కార్మికుల పరిరక్షణకై సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపు యాత్ర నాగర్‌కర్నూల్ జిల్లాకు ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు వస్తుందని తెలపారు. జిల్లా కేంద్రంలో ర్యాలీ అనంతరం సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోటార్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సయ్యద్ కుమార్ ఆనంద్ గాడు రాజేందర్ రెడ్డి నరేందర్ గౌడ్ రాము రక్లోద్దీన్ రాజు నరేష్ ఆనంద్ చోటు జాంగిర్ హమీద్ రవి రాజేందర్ సత్తి హలీం తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఆటో అడ్డాల దగ్గర జీపు యాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భం గా తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలి. మోటార్ వాహన చట్టం 2019 ని సవరణలు చేయాలి, కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తరహా యాపు ను దేశవ్యాప్తంగా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి దశరథం యూనియన్ నాయకులు. ఆరిఫ్ మల్లేష్ చెన్నకేశవ శివ నరేష్ కాసిం ఆనంద్ సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలి

• ఎంపీటీసీ సభ్యురాలు భారీగారి లక్ష్మమ్మ

నవతెలంగాణ - తెలకపల్లి



నిరుద్యోగ యువతి, యువకులు పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఎంపీటీసీ భారీగారి లక్ష్మమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో ప్రభుత్వం వరుస నోటిఫికేషన్స్ విడుదల చేస్తున్న సమయంలో శాఖ గ్రంథాలయానికి వస్తున్న నిరుద్యోగ యువతీ, యువకులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. అనంతరం సావిత్రి భా యి పూలే జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదయ్య. వార్డు సభ్యులు సాయిరాం, బిఆర్ఎస్ నాయకులు బారిగారీ సురే ష్, చెన్న నర్సింహ, బారిగరీ రమేష్, గ్రంధాలయ అధికారి పరమేశ్వరి, సిబ్బం ది పవన్ కుమార్ ,పాఠకులు మంజుల,మాధవి ,బాలమనీ, ఖజాబెగం ,నరేష్, సాయిబాబు, సత్యనారాయణ పరుశురాములు, అఖిల్, సురేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

• బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు మీదింటి సురేందర్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పత్తి రైతులకు మద్దతు ధర రూ. 15 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని బీఎస్పి తిమ్మాజిపేట మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిమ్మాజీపేట మండల బీఎస్పీ ఆధ్వర్యంలో పత్తి పంట రైతులకు మద్దతు ధర క్వింటాలుకు రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలంటూ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల పరుష రాములు మండల ప్రధాన కార్యదర్శి బర్ల రాజు ఉపాధ్యక్షుడు రవిశంకర్ నాయకులు రాగి రమేష్ గోల్కొండ సత్యం ఆగపు శంకర్ బహుజన వాలంటరీ ఫోర్స్ మండల అధ్యక్షులు రాగి బాలు మండల సోషల్ మీడియా ఇంఛార్జి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ -కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఈనెల 9న ఉదయం 10 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440454284,8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ -ధరూర్



నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ధరూర్, కేటీదొడ్డి మండలానికి సంబంధించిన ఎంపీడీవోలు సిబ్బంది కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జబ్బార్ కృష్ణమూర్తి, ఎంపీపీ విజయ్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, నాయకులు జాకీర్, చక్రధర్ రావు, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జెడ్పీ చైర్‌పర్సన్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కలాల్ వనజ ఆంజనేయులు గౌడ్ మంగళవారం నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెతికి నిజాలను నిర్భయంగా రాసేపత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు నవతెలంగాణ రిపోర్టర్ దుబాయ్ వెంకట్రాములు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కె. నారాయణరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు అంజిలయ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాలప్ప, శివకుమార్, హన్మంతు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలి: ఏఐపీకేఎస్



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

గత సంవత్సరం డిసెంబర్ 22 నాటికి రెవెన్యూ రికార్డులలో మార్పులు చేసిన ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం పేట జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి జాన్ సుధాకర్‌కు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి మాట్లాడుతూ.. వివిధ కారణాల చేత మార్పులు చేయించిన పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులకు అందరికీ ఈ సీజన్‌లో రైతుబంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులకు రైతుబంధు డబ్బులు జమ కాలేదని వారిని గుర్తించి తప్పులు సరిచేసి డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు రామాంజనేయులు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నవతెలంగాణ-ధరూర్

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్గిఉండాలని గద్వాల ట్రాఫిక్ ఎస్సై అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేసమయంలో హెల్మెట్, కారు నడిపేప్పుడు సీట్ బెల్ట్‌లను తప్పనిసరిగా ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వారితోపాటు ఇతరుల జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శివకుమార్, రమేష్,పాల్గొన్నారు.

నర్సరీ పనుల పరిశీలన



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని మంగళవారం నూతన నర్సరీ పనులను ఎంపీడీవో కాళ్లప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన నర్సరీ పనులలో వేగ వంతంచేసి పనులను పూర్తిచేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ క్రీడా ప్రాంగణం లో ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో ఎల్లయ్య స్థానిక సర్పంచ్ సుమంగళ తదితరులు పాల్గొన్నారు

మండలంలో టీయల్‌ఎం మేళా



నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో కలెక్టర్, విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో టీయల్‌ఎం మేలా కార్యక్రమం నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ, ఎంపీటీసీలు, గ్రామ సెక్రటరీ, యువకులు పాల్గొన్నారు. మండలంలో ఉన్న పాఠశాలల నుంచి టీఎంమేళ కార్యక్రమానికి హాజరైపలు అంశాలపై వివిధ రకాలైన సామగ్రిని తయారు చేశారు. గణితం తెలుగు, ఆంగ్లం, సైన్సు తదితర అంశాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఈ మేళలో తయారుచేసిన సామగ్రి అందరినీ ఆకట్టుకున్నది. ఈ మేళలో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులు తమ యొక్క ప్రతిభను కనపరిచారు. కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు తొలిమెట్టు బోధనాభ్యసన సామాగ్రి మేళా

నర్వ: నేడు మండల స్థాయి ఎఫ్‌యల్‌ఎన్ (తొలిమెట్టు) బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమాన్ని మండలంలోని పాతర్చేడ్ ప్రాథమిక పాఠశాలలో నిర్వ హించనున్నట్లు ఎంఈవో లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలు పాల్గొననున్నట్లు తెలి పారు. ఉదయము 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల 30 నిమి షాలకు ముగిస్తుందన్నారు.

మాదాసి, మాదారి కుర్వ సంఘం కమిటీ ఎన్నిక

కృష్ణ: మండలంలోని హిందూపూర్ గ్రామ మాదాసి మాదరి కుర్వ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామ బీరలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో జిల్లా గొర్రెల సహకార సంఘాల అధ్యక్షుడు నాగరాజ్, మాదారి, మాదాసి కుర్వ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు మహాలింగ, మక్తల్ ప్రధాన కార్యదర్శి కే లింగప్ప ఆధ్వర్యంలో గ్రామ మాదాసి, మాదారి కుర్వ సంఘాన్ని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా పూజారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా క్షీరలింగప్పా, బీ మల్లప్ప ప్రధాన కార్యదర్శిగా లింగప్ప, కార్యద ర్శులుగా బసవలింగ, లక్ష్మణ్, సిద్ధప్ప మరియు కార్యవర్గ సభ్యుడిగా బాలప్ప, శివప్ప, శ్రీకాంత్, మల్లప్ప, ఒంటరి బసవరాజ్, బాల్ శంకర్‌ను ఎన్నుకున్నారు.



ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్ విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే అని అన్నారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నరేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం ఉజ్వల, నర్మద, తిక్కయ్య, రాధిక, అశ్విని, మనిషా, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలు ప్రతిభ హైస్కూల్, సూర్య విద్య మందిర్‌తో పాటు మండలంలోని సిపూర్, కల్వాల్, పాత ర్చెడుతోపాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి, భారతీయ ఘనసంస్కర్త, మొట్టమొదటి ఉపాధ్యాయిని, రచయిత్రి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పా ఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆయా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉండవల్లి: సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు అన్నారు. మంగళవారం మానవపాడు మండలంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమా లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు వెంకటేష్, మద్దిలేటి మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సుంకన్న, మద్దిలేటి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలో బస్టాండ్ ఆవరణలోని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బీఎస్పీ మండల అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డల అందరికీ విద్యను అందించడానికి నిరంతరం పాటుపడిన మహా మనిషి శ్రీమతి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ముచ్చోనిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం రామాంజనేయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవి, అంజి, కాశిమన్నా పిలిప్, ఆదాము తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని కొల్పూరులో మంగళవారం పూలే చౌరస్తా వద్ద కేవీ నరసింహా ఆధ్వర్యంలో మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముందుగా కొల్పూర్‌లో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల నుంచి పిల్లలతో ర్యాలీ తీయించారు. అనంతరం పంచాయతీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీ నరసింహ, బంగి నవీన్, బాలప్ప, సత్తయ్య, మారుతి, శ్రీధర్, ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, టీచర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మరికల్‌లో..

ధరూర్ : మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళ విద్యపై వ్యతిరేకత ఉన్న కాలంలో భారత దేశంలోనే తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని కొని యాడారు. అదేవిధంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలేకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షు డు మునెప్ప, కార్యదర్శి రాము నాయకులు పరుశరా ముడు, జగదీష్, సవారన్న, నర్సింహులు, గోవిందు, సంగాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల పరిధిలోని నిల్ గుర్తిలోని యూపీఎస్ పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమా వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

కృష్ణ: మండలంలోని లిటిల్ ఏంజెల్ పాఠశాల గుడేబల్లూర్, ప్రాథమికోన్నత పాఠశాల హిందూపూర్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. తొలత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు, బలహీనవర్గాల మహిళలను బానిసత్వం నుంచి కాపాడిన వ్యక్తిగా సావిత్రిబాపూలే పేరుగాంచారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ పాఠశాల హెచ్ఎం మీరా కుల్కరిణి, జ్యోతి, అనుమాదాస్, ఉమేశ్వర్, అజయ్, లిటిల్ ఏంజెల్ పాఠశాల హెడ్మాస్టర్ విద్య, కరస్పాండెంట్ కృష్ణ, మేనేజ్మెంట్ తిమ్మప్ప పాల్గొన్నారు.

మక్తల్ : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ భవన్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జుట్ల శంకర్, కో-శాధికారి విభీషణ్, దినేష్, జగదీష్, గణేష్, బాలప్ప, గుడిసె నర్సింహులు, నాని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అలంపూర్

విద్యా సామాజిక హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో పోరాటం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్మండల అధ్యక్షుడు వెంకట స్వామి, నాగరాజు, నరసింహ, తిరుపలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- మరికల్

మండలంలో ఎంఈవో కార్యాలయంలోని మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఎంఈవో అంజలి దేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీమతి అంజలి దేవి, లక్ష్మీ, మనోరంజని, రామలింగం, నరసింహయ్య వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : నిల్‌గుర్తిలోని



మక్తల్‌లో..



ధరూర్‌లో..



కృష్ణలో..



నారాయణపేట టౌన్‌లో..



అలంపూర్‌లో..



నర్వలో..

ఈనెల 20 లోపు సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి కావాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మంగళవారం పరిశీలించారు. జనవరి 20లోపు నిర్మాణ పనులు పూర్తి కావాలని ప్రణాళికా ప్రకారం పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న కూలీల సంఖ్య కంటే ఇంకా ఎక్కువ కూలీలను పెంచాలని పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తిలేదని తెలిపారు. విద్యుత్ సరఫరాకోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ డీఈ సంజీవరెడ్డిని ఆదేశించారు. పనులు త్వరగా పూర్తిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఏఈ మహేష్ పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఊట్కూర్: మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్యాలయంలో ధరణిలో ఉన్న సమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దని ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అధికాలను సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గట్టులో..

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గౌడ సంఘం గౌరవాధ్యక్షుడు పి.శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, కౌన్సిలర్ నరహరిగౌడ్, సర్పంచ్ వీరన్నగౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -గట్టు

మండలంలోని మాచర్ల సర్పంచ్ పీజీ సిద్ధిరామప్ప ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు మాచర్లమైనార్టీ సభ్యుడు ఎండీసెక్కావలి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ -గట్టు /ధరూర్

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేటీదొడ్డి మండలంలోని నందిన్నెలో బీజేపీ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీ వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. బీజేపీ నాయకులు హజురప్ప, ముకీ రామయ్యవీరితో పాటు మరో20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీకి చెందిన నాయకులు భీమప్ప, హుస్సేన్, గోకరప్ప, ప్రభు, చుక్క నర్సింహులు, వెంకటేష్, నర్సింహులు, భీమేష్, గోకరప్ప, గోవిందు, తిమ్మప్ప, గొల్ల రాజు, లిక్కప్ప, రామాంజనేయులు, శంకరప్ప కృష్ణ బీజేపీ పార్టీని విడిచి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వివిధమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా ప్రతిఇంటికీ పథకాలను అందజేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, భారాస పార్టీ నాయకులు యుగేంధర్ గౌడ్, వీరన్న, రంగారెడ్డి, వీరేష్, నాసిర్, రంగస్వామి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మండలస్థాయి టీఎల్‌ఎం మేళా పరిశీలన



నవతెలంగాణ -గట్టు

మండలస్థాయి టీఎల్ఎం మేళాను చాగదోణ ఉన్నతపాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ జె.విజయ్‌కుమార్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో 24మంది ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపాకరణలను ఎంపీపీ విజయ్‌కుమార్ ఎంఈవో కొండరెడ్డితో మరియు ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షిం చారు. ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎంలను గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం మండలస్థాయిలో ఎంపికైన టీఎల్ఎంలను తయారు చేసిన ఉపాధ్యాయులకు ఎంపీపీ జె విజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమ తులు అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో -ఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్, మండల నోడల్ అధికారి నర్సింహులు, ఎంఈవో కొండారెడ్డి, చాగదోన జెడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయలు రుక్మతుల్ల, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: బోధన అభ్యసన కృత్యాలను తరగతి గదిలో విద్యార్థుల చెంతకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి బోధనస్థాయి (టీఎల్ఎం) ఆయన హాజరై వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వినడం ద్వారా ఊహాజనితంగా కాకుండా వాస్తవంగా కళ్లతో చూసి, చేతితో స్పర్శించడం ద్వారా నేర్చుకునేది తొందరగా ఎక్కువ కాలం గుర్తుండి ఈ భోదనోపకరణలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంఈవో వెంకటయ్య, జిల్లాసెక్టరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ హిబాద్‌దుల్ రెహ్మాన్, లక్ష్మారెడ్డి, అరవింద్, మండల కో-ఆప్షన్ అబ్దుల్ రెహమాన్, మండల నోడల్ అధికారి సురేష్, లక్ష్మారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్, వెంకటొరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

